నేడు టింబర్ మర్చంట్ సర్వసభ్య సమావేశం

అబిడ్స్: ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ టింబర్ మర్చంట్స్ సా మిల్లర్స్ అలైడ్ ఇండస్ట్రీస్ 4వ సర్వసభ్య సమావేశం ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు టింబర్ మర్చంట్స్ రాష్ట్ర అధ్యక్షుడు చకిలం రమణయ్య తెలిపారు. ఆదివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని ప్యాప్సీ భవన్‌లో రాష్ట్ర అటవి శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణ అటవిశాఖ బీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, సీసీఎఫ్ సి.రామలింగంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో టింబర్ మర్చంట్ సా మిల్లర్స్ సమస్యలు, వారి అభివృద్ధిపై చర్చించనున్నట్లు వెల్లడించారు.

అభివృద్ధి పనుల పరిశీలన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: టోలిచౌకీ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీ డివిజన్‌లోని నదీమ్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఒకప్పుడు ముంపు కాలనీగా ముద్ర పడ్డ నదీమ్ కాలనీకి శాశ్వతంగా వరద ముంపు తప్పించామన్నారు. బాక్స్ టైప్ డ్రైనేజీ పనులు, వరద నీటి పైపులైన్ పనుల కారణంగా వరద నీరు నేరుగా శాతం చెరువులోకి మళ్లించామన్నారు. అదే విధంగా శాతం చెరువులో వరద నీరు నిల్వ ఉండకుండా తూమ్‌ను రీమోడలింగ్ చేయించామన్నారు.

బోనాల ఏర్పాట్ల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఆలయ ఈఓ వసంత

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలకు అన్ని రకాల పనులు వేగంగా జరుగుతున్నాయని జగదాంబిక మహంకాళి ఆలయ కార్యనిర్వహణ అధికారిణి సి.వసంత అన్నారు. శనివారం ఆమె గోల్కొండ కోటలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బోనాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారన్నారు. ముందస్తుగానే ఒక ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఆమె వెంట బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కె.చంటిబాబు, సభ్యులు బి.అనిత, గౌడ్, ఎస్.శ్రీకాంత్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

లంగర్‌హౌస్: విద్యుత్ మరమ్మతుల కారణంగా మెహిదీపట్నం విద్యుత్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ నీలోఫర్ ఫీడర్ పరిధిలోని నీలోఫర్ ఆస్పత్రి, లక్డీకాపూల్, ఏసీ గార్డ్స్, సలీం ఫంక్షన్ హాల్, నాంపల్లి పోలీస్‌స్టేషన్, టౌన్ ప్లానింగ్ కార్యాలయం, ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గంగాజమున హోటల్ ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటుందన్నారు. 11కేవీ నాంపల్లి ఫీడర్ పరిధిలోని లక్డీకాపూల్, ప్యాప్సి బిల్డింగ్, బజార్‌ఘట్, ప్రగతి ప్రెస్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఎన్నాళ్లిలా..?

- విద్యుత్ వైర్లకు అడ్డు తగులుతున్నాయని అడ్డగోలుగా చెట్ల కొమ్మల తొలగింపు
- ప్రత్యామ్నాయ మార్గాలున్నా ఆ దిశగా స్పందించని అధికారులు
- తొలగించిన కొమ్మలను రోడ్డుపైనే వదిలేస్తున్న వైనం


ఆస్మాన్‌ఘడ్ డీఈ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న సిబ్బంది

చార్మినార్: విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డు తగులుతున్నాయనే కారణాలతో టీజీఎస్‌పీడీసీఎల్ సెంట్రల్ బ్రేక్ డౌన్ అధికారులు, సిబ్బంది ఎక్కడికక్కడ పచ్చదనానికి గొడ్డలి పెడుతున్నారు. వర్షాకాలం కావడంతో ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లను తాకుతుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో పాటు అక్కడక్కడ ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటు న్నాయని.. నిరంతర విద్యుత్ సరఫరా కోసం అక్కడక్కడ చెట్ల కొమ్మలను తొలగించక తప్పడం లేదని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. అయితే కొన్ని చోట్ల అవసరం ఉన్నా..లేకున్నా పెద్ద పెద్ద కొమ్మలను తొలగిస్తున్నారు. నరికేసిన ఈ కొమ్మలను అక్కడి నుంచి తొలగించకుండా అలాగే రోడ్డుపై వదిలేసి వెళ్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఇష్టానుసారంగా నరుకుతుండడంతో..

ఇష్టానుసారంగా చెట్ల కొమ్మలను నరుకుతుండడంతో ఆయా బస్తీల్లో పచ్చదనం కనుమరుగవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలున్నప్పటికీ..ఆ దిశగా స్పందించడం లేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ సెంట్రల్ బ్రేక్ డౌన్ అధికారుల పర్యవేక్షణలో చెట్ల కొమ్మల తొలగింపు (నరికివేత) జోరుగా కొనసాగుతోంది. వారంలో రెండు మూడు రోజులు ఏదో ఒక సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తలగింపు కార్యక్రమంలో కొనసాగుతోంది. ఈ చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియ పాతబస్తీ దక్షిణ మండలంలోని చార్మినార్, ఆస్మాన్‌ఘడ్, బేగంబజార్ డివిజన్ల పరిధిలోని సీబీడీ ఏడీఈ పరిధుల్లో నిరంతరం కొనసాగుతోంది.

ఏబీ/యూజీ కేబుల్ ఏర్పాటు చేస్తే ఆశించిన ఫలితాలు..

విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు అడ్డు తగులుతున్నాయనే కారణంతో టీజీఎస్‌పీడీసీఎల్ తొలగిస్తున్న కార్యక్రమానికి ఫుల్‌స్టాప్ పెట్టాలంటే ఏబీ కేబుల్(ఎయిర్ బంచ్), అండర్ గ్రౌండ్(యూజీ) కేబుల్ వ్యవస్థను అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ఏబీ కేబుల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడానికి భారీ బడ్జెట్ అవసరం ఉంటుందని సంబంధిత విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఎల్టీ (70 స్క్వేర్ ఎంఎం), హెచ్‌టీ (180 స్క్వేర్ ఎంఎం)లైన్‌లలో ఏబీ, యూజీ కేబుల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తే ఆశించిన ఫలితాలుంటాయంటున్నారు.

అండర్ గ్రౌండ్ కేబుల్ కోసం డీపీఆర్ సిద్ధం..

గ్రేటర్ పరిధిలోని అన్ని సర్కిల్స్‌లలో అండర్ గ్రౌండ్ (యూజీ) కేబుల్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే పచ్చదనానికి గొడ్డలి పెట్టు అనే మాటే వినిపించదు. అంతేకాకుండా అప్పుడప్పుడు జరిగే ప్రమాదాలు సైతం తగ్గిపోతాయి. యూజీ కేబుల్ ఏర్పాటు కోసం డీటేల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్) సిద్ధమైనట్లు తెలిసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సిద్ధమైన ఈ డీపీఆర్ ప్రభుత్వం పరిశీలనలో ఉంది. నాకు తెలిసి రూ.13 వేల కోట్ల నిధులతో యూజీ కేబుల్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది.

– విష్ణువర్ధన్‌రెడ్డి, డీఈ, ఆస్మాన్‌ఘడ్

దోమల నివారణపై అవగాహన


మాట్లాడుతున్న 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య

అబిడ్స్: పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని జీహెచ్‌ఎంసీ–14వ సర్కిల్ అబిడ్స్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దుబ్బాక లావణ్య పేర్కొన్నారు. శనివారం మౌలానా ఆజాద్ మెమోరియల్ కళాశాలలో విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ..విద్యార్థులు సైతం పరిశుభ్రత, పచ్చదనానికి కృషి చేయాలన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు విద్యతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ తిరుపతి, రాజు, ఈఎఫ్ఏ జాంబాగ్ అధికారి దిలిప్ నాడే పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం


డాక్టర్ రాధా కుసుమను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

గన్‌ఫౌండ్రీ: సమస్త మండలంలో సంగీతానికి స్పందించని వారు ఉండరని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్తాధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు, పలువురికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు పేరాల శేఖర్‌రావు, ఏబీవీపీ పూర్వ అధ్యక్షుడు పి.మురళీమనోహర్, డాక్టర్ రాధా కుసుమ, మారం రాజు రాంచంద్రరావు, నిర్వాహకులు మురళీమోహన్‌రాజు, ఎస్.రాంచంద్రరావు పాల్గొన్నారు.

ఆసిఫ్‌నగర్‌లో అగ్ని ప్రమాదం

విజయనగర్‌కాలనీ: ఆసిఫ్‌నగర్ న్యూ కిషన్‌నగర్‌లో శనివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంబంధించింది. ఇన్‌స్పెక్టర్ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం..న్యూ కిషన్‌నగర్‌లో ఖాలేద్‌కు చెందిన బిల్డింగ్‌లో ఫర్నీచర్ షాప్ ప్లైవుడ్ గోడౌన్ నిర్వహిస్తున్నాడు. మరో షాపులో మహ్మద్ గౌస్ అట్టాల గోడౌన్ నిర్వహిస్తున్నాడు. మూడంతస్తుల ఈ భవనంలో ఉదయం 4 గంటలకు మంటలు అంటుకుని పొగలు వస్తుండడంతో స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. హైడ్రా విభాగం నుంచి రోబో వెహికిల్ కూడా తీసుకువచ్చి మంటలను ఆర్పేందుకు ఉపయోగించారు. అగ్నిప్రమాదం సంభవించిన రెండో అంతస్తులో నివసిస్తున్న 13 మంది ఫర్నీచర్ వర్కర్లను అగ్నిమాపక సిబ్బంది కిందకి దింపి 108లో ప్రథమ చికిత్సలు నిర్వహించారు.


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఎమ్మెల్యే సమావేశం



యాకుత్‌పురా: కొన్ని నెలలుగా కొనసాగుతున్న అభివృద్ధి, నాలాల విస్తరణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను తన కార్యాలయంలో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న వర్షాలకు వరద నీటి సమస్యలు తలెత్తకుండా యాకుత్‌పురా, గంగానగర్ నాలా, యశ్రఫ్‌నగర్, మదీనానగర్ నాలా పరీవాహక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించామన్నారు. కమిషనర్‌తో పాటు చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, ఎస్ఎన్‌డీపీ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర్‌రావును కలిసి పలు సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే


సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

లంగర్‌హౌస్: ఇబ్రహీంబాగ్‌లోని వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులు, ప్రొఫెసర్లు తెలుపు గోధుమ రంగుల్లో సంప్రదాయ దుస్తులు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేటర్లు తమ సాంకేతిక నైపుణ్యాలను రేపటి సమాజానికి మెరుగైన సేవ చేసేందుకు ఉపయోగపడే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, కోశాధికారి పార్థసారథి, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, ప్రిన్సిపాల్ ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే అన్నివర్గాల సంక్షేమం


మేయర్ విజయలక్ష్మికి మెమొంటో అందజేస్తున్న మమతా గుప్తా, సంతోష్‌గుప్తా

అబిడ్స్: ఇందిరమ్మ రాజ్యంలోనే అన్నివర్గాల ప్రజల సంక్షేమం కొనసాగుతుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, సంతోష్‌గుప్తా శనివారం మేయర్ విజయలక్ష్మిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గోషామహల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్‌లోని అన్ని ప్రాంతాల్లో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా మాట్లాడుతూ...గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే మేయర్ విజయలక్ష్మి సహకారంతో వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మాతృభాషతో పాటు ఇంగ్లిష్‌లోనూ ప్రావీణ్యం అవసరం


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అలీషా నుస్రత్

చార్మినార్: తమ లక్ష్యాలను చేరేందుకు మాతృభాషతోపాటు ఇంగ్లిష్‌లో ప్రావీణ్యత ఎంతో అవసరమని నూతనంగా ఎంపికైన జూనియర్ సివిల్ జడ్జి అలీషా నుస్రత్ అన్నారు. శనివారం డాన్ హైస్కూల్లో విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తుపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పురుషాధిక్య సమాజం ఉన్నప్పటికీ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటం ఎంతో గర్వకారణం అన్నారు. జ్ఞాన సంపదను పొందేందుకు మొబైల్ ఫోన్ కాకుండా వార్తా పత్రికలు, జనరల్ నాలెడ్జి పుస్తకాలతో సహా పలు పుస్తకాలను నిరంతరం అధ్యయనం చేయాలని ఆమె సూచించారు. తమ చుట్టూ జరిగే నేరాలు–ఘోరాలను పట్టించుకోకుండా, నాసా, ఇస్రో తదితర సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలపై అధ్యయనం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం, షజియుల్లా ఫిరాసత్, డాన్ హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నులపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సుకు హాజరైన హరిత, అరవిందరెడ్డి

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో జీఎస్టీ, వాణిజ్యలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత (ఐఏఎస్), ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ అరవింద రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ..రాష్ట్ర పన్నుల ఆదాయం ఎలా పెంచాలో అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె.నర్సింగరావు మాట్లాడుతూ..సభ్యుల సందేహాలను నివృత్తి చేయడానికి ఇలాంటి సెమినార్లు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారు పీవీ సుబ్బారావు, చార్టెడ్ అకౌంటెంట్స్ ఆశిష్, గణేష్, శిరీష్, ఉపాధ్యక్షులు కేవీ రమణమూర్తి, బి.దుర్గాప్రసాద్, కార్యదర్శి పి.గోపాల్, కోశాధికారి హుస్సేన్ అలీతో పాటు పలువురు జీసీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం


కలెక్టర్‌ను సన్మానిస్తున్న విక్రమ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, కేఆర్.రాజ్‌కుమార్

అబిడ్స్: హైదరాబాద్ నూతన కలెక్టర్ దాసరి హరిచందనను టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్.రాజ్‌కుమార్ ఘనంగా సత్కారం చేసి అభినందించారు. శనివారం ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల మొక్కతో పాటు కొన్ని పుస్తకాలను అందజేశారు. యూనియన్ నాయకులు విక్రమ్‌కుమార్, రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు సుజాత, గీత, ఖాలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషీ పాల్గొన్నారు.

కుల్సుంపురా పార్కు అభివృద్ధికి కృషి

గోల్కొండ: కుల్సుంపురా పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ అన్నారు. శనివారం కుల్సుంపురా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్నింగ్ వాక్ ప్రయోజనాలపై కుల్సుంపురా వాకర్స్ అసోసియేషన్ వారు ప్రజలకు మంచి అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ ప్రచారం వల్ల మార్నింగ్ వాక్ కోసం పార్కుకు వచ్చే వారి సంఖ్య పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల అశోక్ తదితరులున్నారు.


దేవర శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం


మందులు అందజేస్తున్న కార్పొరేటర్ దర్శన్

జియాగూడ: కురుమ బస్తీలోని రంగనాథ కల్చరల్ అసోసియేషన్‌లో జనహిత సేవా ట్రస్ట్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్, కిమ్స్ ఫౌండేషన్, రీసెర్చ్‌ల సంయుక్తాధ్వర్యంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ బోయిని దర్శన్, ఇమాంపురా నవభారత్ సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణలు హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారన్నారు. రంగనాథ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌కుర్మ, బీజేపీ నాయకుడు రాజేందర్ డెగాన్, ఎస్ఆర్‌డీ కోఆర్డినేటర్ ఇందిరా భారతి, సంధ్యారాణి, జోత్స్న, జనహిత క్యాంప్ కో ఆర్డినేటర్ నర్సింగ్‌రావు, కిమ్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ విక్రమ్ పాల్గొన్నారు.

ఆరోగ్య యోగం

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కాలనీలు, బస్తీల కమ్యూనిటీ హాళ్లు, పార్కులల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, యోగా గురువులు మాట్లాడుతూ.. ప్రతి రోజు యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


మిత్రా క్లబ్ ప్లే గ్రౌండ్‌లో..


సిటీ సివిల్ కోర్టులో సిటీ స్మాల్ కాసెస్ కోర్టు చీఫ్ జడ్జి కుషా తదితరులు


నెహ్రూ జూ పార్కులో..


గుడిమల్కాపూర్‌లో..


క్రీడాలో..



సింగరేణి భవన్‌లో..


సంతోష్‌నగర్ కాలనీ పార్కులో.. మెహిదీపట్నం డివిజన్ బీజేపీ నాయకులు


చార్మినార్ వద్ద బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేంద్ర తదితరులు


ఇందిరా ప్రియదర్శిని కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం


కోఠి డీఎంహెచ్ఎస్‌లో..


అనురాధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీవోలో..


తారామతి బారాదరిలో యోగాసనాలు వేస్తున్న పర్యాటక శాఖ ఎండీ వల్లూరు క్రాంతి


పటేల్‌నగర్ ప్లే గ్రౌండ్‌లో..


జియాగూడ కాకతీయ హై స్కూల్‌లో..


స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో..